సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
బుధవారం, జూలై 24, 2024
డిజిటల్




2024–25 బడ్జెట్ ను కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం విడుదల చేశారు. రూ. 48.21 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. 2024-25 బడ్జెట్ అంచనాలు రూ.32.07 లక్షల కోట్లు, పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు, ద్రవ్యలోటు 4.9 శాతం, విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు, అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు.

## 2024–25 బడ్జెట్

2 లో

# రూ. 48.21 లక్షల కోట్లు



పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్







తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : ప్రగతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రైని డే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వర్షం యొక్క ప్రాముఖ్యత వివరించడంతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ లావణ్య, స్వర్ణలత, సాయి ,ప్రియ జ్యోతి, లత, కల్పన, కవిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగతి శుభోదయలో
# రైనీ డే

# 2024–25 బడ్జెట్

పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

# రూ. 48.21 లక్షల కోట్లు

- వ్యవసాయ రంగానికి 1.52 లక్షల
- రూ. 3 లక్షల వరకు ఆదాయ పన్ను లేదు.
- ముద్ర రుణం మొత్తం రూ.20 లక్షలకు పెంపు
- మహిళా, బాలికలకు ప్రయోజనానికి రూ. 3 లక్షల కోట్లు
- కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టాంప్ డ్యూటీ తగ్గింపు
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మూడు కోట్ల ఇళ్లను మంజూరు





నా తెలంగాణ, న్యూ ఢిల్లీ

**2024–25 బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం విడుదల చేశారు. రూ. 48.21 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2024-25 బడ్జెట్ అంచనాలు రూ.32.07 లక్షల కోట్లు, పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు, ద్రవ్యలోటు 4.9 శాతం, విద్య, నైపుణ్యాభి వృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు, అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లతో బడ్జెట్ ను విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి 1.52 లక్షల కోట్లు కేటాయించారు.**

### ఆదాయపన్ను చెల్లింపు..

రూ. 3 లక్షల వరకు పన్ను లేదు. రూ. 3 నుంచి రూ. 7 లక్షల వరకు 5శాతం, రూ. 7 నుంచి రూ. 10 లక్షల వరకు 10 శాతం, రూ. 10 నుంచి 12లక్షల వరకు 15 శాతం, రూ. 12 నుంచి రూ. 15 లక్షల వరకు 20శాతం, రూ. 15 లక్షలు అంతకన్నా ఎక్కువ ఉంటే 30 శాతం పన్ను విధించనున్నారు.

### ఉద్యోగాలు ..

ఉద్యోగాలు చేసే వారు వారీ వేతనం రూ. 1 లక్ష కంటే తక్కువగా ఉంటే, మొదటిసారి ఈపీఎఫ్‌వోలో నమోదు చేసుకున్న వ్యక్తులు మూడు విడతలుగా రూ. 15,000 సహాయం పొందనున్నారు. పన్ను శ్లాబ్‌లో మార్పు వల్ల పన్ను చెల్లింపుదారులు రూ.17500 ఆదా చేసుకోనున్నారు.

### డిడక్షన్ పెంపు

పన్ను చెల్లింపుదారులకు స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచారు.

### విద్యారుణం

ప్రభుత్వ పథకాల కింద ఎలాంటి ప్రయోజనం పొందని వారు దేశవ్యాప్తంగా ఉన్న సంస్థల్లో ప్రవేశానికి రుణం పొందనున్నారు. ప్రభుత్వం రుణం మొత్తంలో 3 శాతం వరకు ఇస్తుంది. ఇందుకోసం ప్రతి ఏటా లక్ష మంది విద్యార్థులకు అందజేసే ఈ–వో చర్లను ప్రవేశపెట్టనున్నారు.

### బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు

ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్లు, బీహార్‌కు రూ.41 వేల కోట్లు. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం.

### రైతుల కోసం

6 కోట్ల మంది రైతుల సమాచారం భూరిజిస్ట్రీలోకి తీసుకురాబడుతుంది. ఐదు రాష్ట్రాల్లో కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేయబడతాయి.

### యువత కోసం

ముద్ర రుణం మొత్తం రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. 500 అగ్రశ్రేణి సంస్థల్లో ఐదు కోట్ల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ఇవ్వనున్నారు.

### మహిళలు, బాలికలకు

మహిళలు, బాలికలకు ప్రయోజనం చేకూర్చే పథకాలకు రూ. 3 లక్షల కోట్లు కేటాయించారు.

### సూర్య ఘర్ ఉచిత విద్యుత్

కోటి ఇళ్లకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు.

### రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు

రాష్ట్రాలకు 50 యేళ్ల వరకు వడ్డీలేని రుణాలను అందించనున్నారు.

### మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్

మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టాంప్ డ్యూటీని తగ్గించారు.

### మూడు కోట్ల ఇళ్లు

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మూడు కోట్ల ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అర్బన్ హౌసింగ్ కోసం ఐదేళ్లలో రూ.2.2 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నారు.

### ప్రధాన మంత్రి సడక్ యోజన

ఈ పథకం కింద 25 వేల ఎంపిక గ్రామాల్లో నూతన రహదారులను నిర్మించనున్నారు.

### మౌలిక సదుపాయాలకు

మౌలిక సదుపాయాలకు రూ. 11.11 లక్షల కోట్లు కేటాయించారు.

### ప్రాజెక్టుల నిర్మాణానికి

వివిధ రాష్ట్రాల్లో ప్రాజెక్టుల నిర్మాణానికి రూ. 11,500 కోట్లు కేటాయించనున్నారు. అసోం, ఉత్తరాఖండ్ లకు ఎక్కువ నిధులు కేటాయించారు.

### పట్టణాల అభివృద్ధి

30 లక్షలకు పైగా జనాభా ఉన్న 14 పట్టణాల్లో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. పట్టణాల్లో గృహ నిర్మాణానికి రూ. 10 లక్షల కోట్లు కేటాయించారు. 100 పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

### పోస్టల్ పేమెంట్ బ్యాంకుల ఏర్పాటు

ఈశాన్య రాష్ట్రాల్లో 100 పోస్టల్ పేమెంట్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు.

### ఎంఎస్‌ఎం ఈలకు ప్రత్యేక ప్యాకేజీలు

ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ స్కీం ద్వారా సులభ వాయిదాల్లో రుణం అందేలా చర్యలు తీసుకోనున్నారు. అదే సమయంలో ముద్ర రుణాలు రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచారు.

### తగ్గనున్న వస్తువులు

మొబైల్ ఫోన్లు, బంగారం, వెండి, ప్లాటినం, మందులు, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఆయా వస్తువుల పై కేంద్రం బడ్జెట్‌లో భారీ ఎత్తున పన్నును తగ్గించింది.

### పెరగనున్న ధరలు

టెలికామ్, ప్లాస్టిక్ ధరలు పెరగనున్నాయి.

# డంపు యార్డుతో ముప్పు

- అధికారులపై గుండ్ల మా చునూర్ గ్రామస్తుల ఆగ్రహం, నిరసన
- పరిశ్రమల కాలుష్యంతోనే ఉండలేకపోతున్నాం



**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** పరిశ్రమల కాలుష్యంతోనే ఇక సంగారెడ్డి మున్సిపాలిటీ డంపు యార్డు కంపు మాకు వద్దంటూ నర్సాపూర్ నియోజకవర్గం లోని హత్నూర మండలం గుండ్ల మాచూనూర్ గ్రామస్తులు అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. కంది మండలం ఆరుట్ల శివారులోని సర్వే నెంబర్ 133 లోని సంగారెడ్డి మున్సిపాలిటీ చెత్త నిల్వ కోసం చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం నాడు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. గుండ్ల మాచునూర్ గ్రామానికి అతి సమీపంలో డంప్యాడ్ పనులు కొనసాగుతుండగా ఇదివరకే ఆ గ్రామస్తులు పలుమార్లు అడ్డుకున్నారు. మంగళవారం ఉదయం కంది తహసీలదర్విజయలక్ష్మి , హత్నూర తాసిల్దార్ ఫర్హీన్ షేక్,సంగారెడ్డి మున్సిపాల్ కమిషనర్ చౌహాన్ ప్రసాద్ లు పోలీసు సిబ్బందితో గుండ్ల మాచూనూర్ గ్రామానికి చేరుకొని స్థానికులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. మా గ్రామాన్ని ఆనుకుని ఉన్న పరిశ్రమల నుంచి విలువడే విషవాయువులతో ఇప్పటికే గ్రామంలో ఉండలేకపోతున్నాం, ఇక డంప్ యార్డ్ నిర్మాణం చేపడితే గ్రామంలో ఎలా ఉండేదని వారు అధికారులను నిలదీశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని అధికారుల తీరుపై ఆగ్రహ వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ నిర్మాణం వద్దే.. వద్దంటూ మొండికేసి కూర్చున్నారు. అంతేకాకుండా అధికారులకు వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు. చేసేది విలేక అధికారులు అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు.



## పోతంగల్‌లో నేడు ఇసుక వేలం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని రెవిన్యూ అధికారులు బైపాస్ రోడ్డులో ఉన్న వీరభద్ర ఆలయం వద్ద సీజ్ చేసిన 12 ట్రాక్టర్ల ఇసుకను బుధవారం నాడు సమయం 12 గంటలకు వేలం వేస్తున్నామని తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ఈ వేలంలో పాల్గొనేవారు రూ.3000 డిపాజిట్ చేసి ఇసుక వేలం పాటలో పాల్గొనాలని ఒక ప్రకటనలో తహసీల్దార్ తెలిపారు.

## మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

### కోటగిరి ఎస్ఐ సందీప్

**నా తెలంగాణ, (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో నిజామాబాద్ పోలిస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళా జత బృందం ఆధ్వర్యంలో కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై చక్కని నాటిక ద్వారా ఆటపాటలతో అవగాహన కల్పించారు. అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా కోటగిరి ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ.... యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని అన్నారు. జీవించు జివించనివ్వు- రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందన్నారు.మొబైల్ ఫోన్ దొంగిలించిన, పోగొట్టుకున్న సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 ఫోన్ చేయాలన్నారు. మూడ నమ్మకాలు నమ్మవద్దు – మంత్ర తంత్రాలు పారద్రోలాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి, సీసీ కెమెరాలు వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుంది, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రమోద్, కళాబృందం సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సామాజిక అవగాహన ముఖ్యం

### సామాజిక సేవకురాలు డాక్టర్ శాలిని

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** చింతల్‌లోని భాగ్యరధి డిగ్రీ కళాశాల సామాజిక సేవకురాలు డా. శాలిని విద్యార్థులతో సామాజిక అవగాహన పరిశుభ్రత ఇంకా క్యాన్సర్ లాంటి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాలిని మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , అపరిచిత వ్యక్తులతో మాట్లాడటం కానీ, రాత్రివేళలో ప్రయాణించవలసి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సామాజిక మాధ్యమాలలో అపరిచిత వ్యక్తులతో సంభాషించడం కానీ, అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు ఏ విధంగా స్పందించాలనీ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఆడపిల్లలకు చదువు ఆవశ్యకతను తెలియజేశారు. కుటుంబం పట్ల సమాజం పట్ల ఏ విధంగా బాధ్యతగా మెలగాలో, విద్యా ఉద్యోగ రంగాలలో ఏ విధంగా రాణించాలో యుక్తవయస్సులో హార్మోన్ల ప్రభావం మానసిక పరిస్థితి ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో క్రియాశీల సభ్యుడు మోహనరావు మిర్తిపాటి, కాలేజీ ప్రిన్సిపాల్ చల్ల గోవిందరెడ్డి, కాలేజీ డైరెక్టర్ నల్ల జైశంకర్‌గౌడ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు .






## ప్రజలకు అందుబాటులో ఉంటా

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** షాపూర్ నగర్ లో ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సం ఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసి, పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, దానికి మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తా నని ఆయన హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రికలు అందజేశారు.



## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**తెలంగాణ ప్రభ,(కోనరావుపేట) :** రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కోనరావుపేట మండలం మర్రిమడ్లలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాలభిషేకం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రె స్ పార్టీతోనే ప్రజాపాలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము బాబు, జింక శ్రీనివాస్, కడకుంట్ల శంకర్, దువ్వ గణేష్, తీగల రామచంద్రం, సింగం నారాయణ, మల్లేశం, కోల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కారోబార్ల యూనియన్ అధ్యక్షురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎంపీఓ మారుతికి పూ లమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ.. వర్నీకి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎల్లవేళలా ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషులతో విధులు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు రజిని, శేఖర్, సందీప్, జాకీర్, నాగేష్, సాయిలు, అర్జున్ పాల్గొన్నారు.



## ఎంపీఓకు ఘన సన్మానం.

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఎంపీఓ మారుతికి ఎంపిడిఓ కేఆర్. మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సిబ్బంది,జిపి కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఘనంగా సన్మానించారు. ఈ వీడ్కోలు సన్మాన సభ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... ఉద్యోగరీత్యా ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది తప్పని సరి అని పేర్కొన్నారు. ఆయన ఉమ్మడి మండలాలలోని ఎంపీఓ నిధులు మరువలేమని ఆయన కొనియాడారు. ఆయన మండల సిబ్బంది కార్యదర్శులతో మమేకంగా ఉంటూ విధి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. ఆయన వర్ని మండలానికి వెళ్తున్న శుభ సందర్భంగా అక్కడ కూడా మండల సిబ్బందితో గ్రామపంచాయతీ కార్యదర్శిలకు విధి నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉద్యోగాన్ని చేపట్టి మన్ననలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. సూపర్ డెంట్ శ్రీనివాస్, ఏపీఓ గంగారాం, జీపీ కార్యదర్శులు యాదవ్ ఉమాకాంత్, ప్రతాప్, రాము, స్వప్న, ప్రియాంక, శ్రీవాణి, కవిత, సునంద, రాజేశ్వరి, నిర్మల, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులను పరిశీలన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ను గత కొన్ని రోజులుగా నిర్మిస్తున్నారు దాని వల్ల రోడ్డు పూర్తిగా పాడవడం జరిగింది. గ్రామంలో ప్రతి రోజు నిత్యం కొన్ని వందల స్కూల్ బస్సులు తిరగడం ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందికి గురికావడం జరుగుతుంది ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు, కమిషనర్, ఏఈ, హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్ బి, అధికారులతో కలిసి గ్రామంలోని రోడ్లను పరిశీలించి వెంటనే నూతన రోడ్డును వేసేలా ప్రతిపాదించారు. భౌరంపేట్ లోని మల్లన్న గుడి వద్ద నుండి డిపిఎస్ స్కూల్ వరకు నూతన రోడ్డును నిర్మిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, యస్.వి.సురేందర్ రెడ్డి, మురళీ యాదవ్, పీసరి క్రిష్ణ రెడ్డి, సరుగారి జీవన్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, హెచ్.ఎం.డబ్లు.ఎస్ మేనేజర్ సౌమ్య, ఏఈ ప్రవీణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- తంగళ్ళపల్లి ఎస్సై డీ సుధాకర్
- మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందికి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన 9 మందికి పేకాట ఆడిన ముగ్గురికి జరిమానా

**తెలంగాణ ప్రభ,(తంగళ్ళపల్లి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో గతంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందికి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 9 మందికి మరియు గల్లీలో పేకాట ఆడిన ముగ్గురికి మంగళవారం సిరిసిల్ల జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉదయశ్రీ వారందరికీ జరిమానా విధించడం జరిగిందనీ తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ఇందులో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి రూ.1000/- చొప్పున 4 గురికి రూ.1500/- చొప్పున ఒక్కరికీ 2000 రూపాయలు మొత్తం



రూ.13000/- రూపాయలు జరిమానా విధించడం జరిగింది,అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 9 మందికి ఒక్కొక్కరికి రూ.210/- రూపాయలు చొప్పున మొత్తం రూ.1890,/రూపాయలు జరిమానా మరియు గల్లీలో పేకాట ఆడిన ముగ్గురికి 900/- రూపాయలు జరిమానా విధించినట్లు తంగళ్ళపల్లి ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించినా మద్యం సేవించి వాహనాలని నడిపినా, పేకాట ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన చోటనే మద్యం మత్తులో గొడవలు అయ్యి కేసుల పాలవుతున్నారని, అట్లాగే బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన చోట హత్యలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేకాట ఆడడం వలన ఎంతో మంది కుటుంబాలు వీధిన పడుతున్నాయని, భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, ఎవరైనా పేకాట ఆడినా పోలీస్ వారికి నేరుగా లేదా ధయల్ 100 కి కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన చెప్పారు.

## ఘనంగా డీసీసీబీ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండల కేంద్రలాలో ప్రజా ప్రతినిధులు,నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటీసి శంకర్ పటేల్ పాల్గొని కేకును కట్ చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చాగం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... నేడు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ కు కొత్తపల్లి గ్రామస్తుల తరపున కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అ నంతరం శంకర్ పటేల్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అరటిపళ్ళు బిస్కెట్ ప్యాకెట్లు కేకును పంచి పెట్టారు. కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పల దత్తాత్రి ఏఎంసి చైర్మన్ అబ్దుల్ హమీద్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పుప్పల సైదయ్య లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అమన్ యూత్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో**

పోతంగల్ మండలంలోని జల్లా పల్లి అభాది ప్రభుత్వ పాఠశాలలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఉమా యూత్ అధ్యక్షుడు ఆరిఫ్ చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రసూల్ ఖాన్ ఇబ్రహీం అప్రోచ్ గౌస్ రఫీక్ ఈద్రిస్ జునేత్ సోహెల్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజెన్ల పత్రిక ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** వయోవృద్ధులైన తల్లి దండ్రుల పోషణ, సంరక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జిల్లా సంక్షేమాధికారి బి.నరేశ్ అన్నారు. మంగళవారం జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్ల పత్రికలను,చట్టం పై అవగాహన పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి బి.నరేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.డబ్ల్యుఓ.నరేశ్ మాట్లాడుతూ తల్లి దండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న, వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష ,జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను, ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా కమిటీ ప్రతినిధులను అభినందించారు.

## పెన్షనర్లను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

**టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పార్లమెంట్ లో మంగళవారం ప్రవేశ పెట్టిన కేంద్రబడ్జెట్ పెన్షనర్లను తీవ్రంగా నిరాశపర్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తమ అసోసియేషన్ గత 8 ఏళ్ళ గా ఉద్యమాలు చేస్తూ పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కేంద్ర ప్రభుత్వంను కోరామన్నారు. ప్రతి ఏటా పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు రాష్ట్ర వ్యాప్తంగా తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులపై వినతులు పంపామన్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరికాదన్నారు. కనీసం పరిమితిని సైతం ఉద్యోగులకు,పెన్షనర్లకు పెంచక పోవడం శోచనీయమన్నారు. పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేసేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా మా అసోసియేషన్ తరపున ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పీసీ హన్మంత్‌రెడ్డి,ఉపాధ్యక్షులు వీ ప్రకాష్‌రావు, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు డిందిగాల విట్టల్, కే.సత్యనారాయణ, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి మంగళవారం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జాన్వీ కపూర్ గురించి

# తప్పుగా మాట్లాడలేదు

జాన్వీ కపూర్, గుల్షన్ దేవయ్య కలిసి నటించిన సినిమా 'ఉలఝ్'. ఈ చిత్రం కోసం తొలిసారి వీళ్లిద్దరూ కలిసి నటించారు. గుల్షన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. జాన్వీతో తనకు ఫ్రెండ్లీ రిలేషన్ లేదని చెప్పారు. సన్నివేశాల చిత్రీకరణ సమయంలోనే తనతో మాట్లాడేదని కామెంట్ చేశారు. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీంతో గుల్షన్ ఈ వీటిపై క్లారిటీ ఇచ్చారు. 'జాన్వీ  గురించి నేను తప్పుగా మాట్లాడలేదు. మా ఇద్దరి మధ్య స్నేహం లేదన్నానంతే. అది మా ఇద్దరి తప్పు కాదు. ఆమె మంచి నటి. చాలా  ప్రొఫెషనల్‌గా నటిస్తారు. మా సన్నివేశాలు బాగా వచ్చాయి. చేసే ప్రతి సినిమా సెట్‌లోనూ చిత్రబృందమంతా కుటుంబంలా కలిసిపోవాలనే నిబంధన లేదు కదా!. నేను ఎవరినీ కించపరచడం లేదు. ఉద్దేశపూర్వకంగా ఎవరి గురించి తప్పుగా మాట్లాడలేదు. సినిమా కోసం మేం వందశాతం పనిచేశాం. దర్శకుడు చెప్పినట్లు చేశాం. గతంలో చాలా మంది హీరోయిన్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నా. వారందరితో నాకు మంచి స్నేహం ఉంది. రాధికా ఆప్టే, సోనాక్షి సిన్హాలతో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేను. మేము ఎన్నో విషయాలు చర్చించుకునే వాళ్లం. కానీ, జాన్వీతో సినిమా గురించి మాత్రమే చర్చించాను. ఇదే విషయాన్ని ఇటీవల ఇంటర్వ్యూలో వెల్లడించాను' అని గుల్షన్ తెలిపారు. గుల్షన్ చేసిన వ్యాఖ్యలపై జాన్వీ కూడా స్పందించారు. నిజంగానే సెట్‌లో ఎప్పుడూ ఇతర విషయాలు మాట్లాడుకోలేదన్నారు. దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్ చిత్రంగా 'ఉలఝ్' సిద్ధమైంది. సుధాన్షు సరియా దర్శకుడు. ఆగస్టు 2న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ మంచి టాక్ సొంతం చేసుకుంది.



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ